**ఎంఐజీఎం**

అత్యాధునిక సముద్ర గర్భ నావికాదళ మందుపాతరను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మే 6న వెల్లడించారు. దీన్ని దేశంలోనే డిజైన్ చేసి అభివృద్ధి చేశారు. దీన్ని మల్టీ ఇన్‌ఫ్లూయెన్స్ గ్రౌండ్ మైన్ (ఎంఐజీఎం) అంటారు. దీన్ని డీఆర్‌డీవో ల్యాబొరేటరీల సహకారంతో విశాఖపట్నంలోని నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసింది. ఆధునిక స్టెల్త్ షిప్స్, జలాంతర్గాములను దెబ్బ తీసేందుకు ఇది ఉపయోగపడుతుంది.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య?

## రాష్ట్ర మౌలిక సదుపాయాలు

- 2025, జనవరి నాటికి తెలంగాణ విద్యుత్ సామర్థ్యం 26,212 మెగావాట్లు (మె.వా). దీనిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 12,762 మె.వా (49 శాతం). కేంద్ర ప్రభుత్వం వాటా 3862 మె.వా (15 శాతం), ప్రైవేట్ వాటా 9588 (36 శాతం).
- దీనిలో 14,602 మె.వా థర్మల్ విద్యుత్ (4000 మె.వా యాదాద్రి థర్మల్ విద్యుత్‌తో కలిపి), 11,399 మె.వా పునరుత్పాదక విద్యుత్ (జల విద్యుత్), 211 మె.వా అణు విద్యుత్ ఉన్నాయి.
- 2023-24 తెలంగాణలో విద్యుత్ సామర్థ్యం 19,632 మె.వా ఉండగా, 2025, జనవరి నాటికి 26,212 మెగావాట్లకు పెరిగింది.
- తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య– 1,90,61,511



**పారిశ్రామిక రంగం**

**అధికంగా గల జిల్లాలు**

1) జయశంకర్ (3.1 శాతం)
2) కరీంనగర్, నారాయణ పేట (1.2 శాతం)

**అల్పంగా గల జిల్లాలు**

1) కుమ్రం భీం ఆసిఫాబాద్ (0.4 శాతం)
2) భద్రాద్రి, ఆదిలాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి (0.5 శాతం)

| రంగం | విద్యుత్ కనెక్షన్ల సంఖ్య | విద్యుత్ కనెక్షన్ల పంపిణీ శాతం |
|---|---|---|
| 1) గృహ | 1,37,07,231 | 71.9 శాతం |
| 2) వ్యవసాయ | 29,14,692 | 15.3 శాతం |
| 3) పారిశ్రామిక | 1,51,246 | 0.8 శాతం |
| 4) ఇతరులు | 22,88,252 | 12 శాతం |

పోటీ పరీక్షల ప్రత్యేకం ఎకానమీ

**అత్యధిక విద్యుత్ కనెక్షన్లు (సంఖ్యాపరంగా) కలిగిన మొదటి 3 జిల్లాలు**

1) హైదరాబాద్– 23,20,998
2) మేడ్చల్ మల్కాజిగిరి– 21,89,529
3) రంగారెడ్డి– 18,23,813

**అత్యల్ప విద్యుత్ కనెక్షన్లు (సంఖ్యాపరంగా) కలిగిన చివరి 3 జిల్లాలు**

1) కుమ్రం భీం ఆసిఫాబాద్– 1,73,946
2) నారాయణ పేట– 2,02,760
3) జోగులాంబ గద్వాల– 2,35,953

**2025 ఆర్థిక సర్వే ప్రకారం విద్యుత్ కనెక్షన్లు (శాతాల పరంగా)**

**గృహ రంగం**

**అధికంగా గల జిల్లాలు**

1) మేడ్చల్ మల్కాజిగిరి (86.4 శాతం)
2) హైదరాబాద్ (81.1 శాతం)
3) కుమ్రం భీం ఆసిఫాబాద్ (80.8 శాతం)

**అల్పంగా గల జిల్లాలు**

1) నాగర్‌కర్నూలు (67.4 శాతం)
2) మెదక్ (58.2 శాతం)
3) జనగామ (59.8 శాతం)

**వ్యవసాయ రంగం**

**అధికంగా గల జిల్లాలు**

1) నాగర్‌కర్నూలు (32.1 శాతం)
2) జనగామ (30.6 శాతం)
3) మెదక్ (30.4 శాతం)

**అల్పంగా గల జిల్లాలు**

1) హైదరాబాద్ (0.001 శాతం)
2) మేడ్చల్ మల్కాజిగిరి (1.2 శాతం)
3) రంగారెడ్డి (5.7 శాతం)

**వ్యవసాయ రంగంలో అత్యధిక విద్యుత్ కనెక్షన్ల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లాలు**

1) నల్లగొండ (2,37,664)
2) నిజామాబాద్ (1,86,876)
3) సిద్దిపేట (1,73,591)

**అల్ప విద్యుత్ కనెక్షన్ల సంఖ్య గల జిల్లాలు**

1) హైదరాబాద్
2) మేడ్చల్ మల్కాజిగిరి

**పారిశ్రామిక రంగంలో అత్యధిక విద్యుత్ కనెక్షన్ల సంఖ్య ఉన్న జిల్లాలు**

1) రంగారెడ్డి (16,120)
2) మేడ్చల్ మల్కాజిగిరి (15,661)

**అల్ప విద్యుత్ కనెక్షన్ల సంఖ్య ఉన్న జిల్లాలు**

1) కుమ్రం భీం ఆసిఫాబాద్ (743)
2) నారాయణ పేట (1295)

**విద్యుత్తుకు సంబంధించిన పథకాలు**

**వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పంపిణీ**

- రాష్ట్రంలో 30 లక్షల మంది వ్యవసాయ వినియోగదారులకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నారు.
- ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2024-25 లో రూ. 11,500 కోట్ల సబ్సిడీని అందించింది.

**గమనిక:** 2025-26 బడ్జెట్‌లో కూడా వ్యవసాయ విద్యుత్తుకు రూ. 11,500 కోట్ల సబ్సిడీని ప్రకటించింది.

**గృహజ్యోతి పథకం**

- అర్హత కలిగిన గృహాలకు నెలకు రూ. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి పథకాన్ని 2024, మార్చి 1న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. దీని కింద 200 యూనిట్ల వరకు జారీ చేసిన బిల్లుల సంఖ్య నెలకు సుమారు 50 లక్షలు, 2024 మార్చి నుంచి 2025 ఫిబ్రవరి వరకు రూ. 1775 కోట్ల రాయితీ కల్పించింది.

**ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తు సరఫరా**

- రాష్ట్రంలో ఉన్న 26,480 ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తును అందిస్తుంది. దీని కోసం 2024-25లో రూ. 198.97 కోట్లు మంజూరు చేశారు.

**ఇందిరా మహిళా శక్తి స్కీమ్స్**

- రాష్ట్ర స్వయం సహాయక బృందాల్లో గల మహిళలకు వెయ్యి మెగావాట్లు సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు.

**తెలంగాణ మోడల్ సోలార్ గ్రామాలు**

- రాష్ట్రంలోని కొండారెడ్డి పల్లి (నాగర్‌కర్నూలు జిల్లా), సిరిపురం (ఖమ్మం జిల్లా) లను సౌర గ్రామాలుగా ఎంపిక చేశారు.
- కొండారెడ్డి పల్లి గ్రామాన్ని పూర్తిగా సౌరశక్తితో నడిచే మోడల్ గ్రామంగా అభివృద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఈ గ్రామంలో 1451 విద్యుత్తు వినియోగదారులు నమోదు కాగా, దీనిలో గృహాలు 499. వాణిజ్యం 66, వ్యవసాయ వినియోగదారుల సంఖ్య 867గా ఉన్నారు. ఈ గ్రామంలో 422 గృహ కనెక్షన్లకు సోలార్ శక్తిని అందించారు. మిగిలిన వాటికి రెండు నెలల్లో విద్యుత్తు సరఫరా అవుతుందని భావిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని మధిర నియోజకవర్గంలోని సిరిపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద సోలార్ మోడల్ గ్రామంగా ఎంపిక చేశారు.

**రవాణా రంగం**

**రోడ్డు రవాణా**

- తెలంగాణలోని రోడ్డు రవాణాలో

1) జాతీయ రహదారులు (ఎన్‌హెచ్)
2) రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ)
3) పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం (పీఆర్ఈబీ)
4) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్వహించే రోడ్లు ఉన్నాయి.

- తెలంగాణ ఆర్థిక సర్వే 2025 ప్రకారం తెలంగాణలో 1,11,775.56 కి.మీ రోడ్ నెట్‌వర్క్ ఉంది. దీనిలో 61.32 శాతం గ్రామీణ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా గ్రామీణ రహదారులు 26.16 శాతం, జీహెచ్ఎంసీ రహదారులు 8.06 శాతం, జాతీయ రహదారులు 4.46 శాతం రోడ్లు ఉన్నాయి.

**తెలంగాణలో రోడ్డు రవాణా వ్యవస్థ**

1) జాతీయ రహదారులు– 4983 కి.మీ
2) గ్రామీణ రహదారులు– 68,539 కి.మీ
3) ఆర్ అండ్ బీ (రాష్ట్ర, జిల్లా రహదారులు)– 29,240 కి.మీ
4) జీహెచ్ఎంసీ రహదారులు– 9013 కి.మీ

- రాష్ట్రంలో అత్యధిక రోడ్ల నెట్‌వర్క్ కలిగిన జిల్లా రంగారెడ్డి 7932.14 కి.మీ, రెండో స్థానంలో నల్లగొండ 7766.92 కి.మీ

**రహదార్ల సాంద్రత**

- 2025 ఆర్థిక సర్వే ప్రకారం తెలంగాణలో మొత్తం 100 చ.కి.మీకు 99.29 కి.మీ రహదారుల సాంద్రత కలిగి ఉంది.

**రహదారుల సాంద్రత ఎక్కువ గల జల్లాలు**

1) హైదరాబాద్
2) మేడ్చల్–మల్కాజిగిరి 3) రంగారెడ్డి

**రహదారుల సాంద్రత తక్కువ గల జిల్లాలు**

1) ములుగు 2) భద్రాద్రి కొత్తగూడెం

**టీజీఎస్ఆర్టీసీ**

- టీజీఎస్ఆర్టీసీలో మొత్తం బస్సుల సంఖ్య 9417. వీటిలో 6365 ఆర్టీసీ యాజమాన్యంలో, 3052 అద్దె బస్సులు ఉన్నాయి.
- 97 బస్ డిపోలు ఉన్నాయి.
- టీజీఎస్ఆర్టీసీలో సగటున ప్రతిరోజూ దాదాపు 59.84 లక్షల మంది టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. రోజూ ఆర్టీసీ బస్సులు 32.75 లక్షల కి.మీ ప్రయాణిస్తున్నాయి.
- 2023, డిసెంబర్ నుంచి 2025 జనవరి నాటికి 1598 కొత్త బస్సులను కొనుగోలు చేశారు.
- టీజీఎస్ఆర్టీసీలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశ పెట్టారు. ప్రస్తుతం 398 ఎలక్ట్రానిక్ బస్సులు తిరుగుతున్నాయి.

**ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్)**

- హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతీయ రింగ్ రోడ్ ఒక కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్. ఆర్ఆర్ఆర్ రెండు భాగాల విస్తీర్ణాలను కలిగి ఉంది.

1) **ఉత్తర భాగం:** సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్. దీని విస్తీర్ణం 161.52 కి.మీ
2) **దక్షిణ భాగం:** చౌటుప్పల్, షాద్‌నగర్, సంగారెడ్డి. దీని పొడవు 200 కి.మీ

**హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్**

- హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్–1ను 69 కి.మీ పొడవున నిర్మాణం చేశారు. 2025 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం మెట్రో ద్వారా రోజుకు సగటున 5 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. 2024, ఆగస్టు 14న రికార్డు స్థాయిలో 5.63 లక్షల మంది ప్రయాణించారు.
- హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును ఫేజ్–2ఎ లో 76.4 కి.మీ విస్తీర్ణంలో 5 కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు.
- కారిడార్ 4– నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు
- కారిడార్ 5– రాయదుర్గ్ నుంచి కోకాపేట
- కారిడార్ 6– ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణ గుట్ట
- కారిడార్ 7– మియాపూర్ నుంచి పటాన్ చెరువు
- కారిడార్ 8– ఎల్‌బీ నగర్ నుంచి హయత్ నగర్
- ఫేజ్–2బి లో మరో 3 కారిడార్లకు (85 కి.మీ) ప్రతిపాదన సిద్ధం చేశారు.

**రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం**

- ఇది భారతదేశ మొదటి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం. ఇది సంవత్సరానికి 25 మిలియన్లకు పైగా ప్రయాణికులను, సుమారు 1,59,000 టన్నుల సరకులను తమ గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. 2024, నవంబర్ నాటికి ఈ విమానాశ్రయం ద్వారా 72 దేశీయ, 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధానమై ఉంది.
- 2024, ఏప్రిల్ – నవంబర్ కాలంలో ప్రయాణికుల రద్దీ ఏడాదికి 14.56 శాతం పెరిగింది. 2023లో 16.32 మిలియన్ల ప్రయాణికులు ఉపయోగించుకోగా వార్షిక కాలంలో 18.69 మిలియన్లకు పెరిగింది.

**2025-26 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధర**

- 2025-26 ఖరీఫ్ సీజన్‌కు 14 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించారు.

| పంట రకం | కనీస మద్దతు ధర | నికర పెరుగుదల | 2024-25 లో పెంపు |
|---|---|---|---|
| వరి | 2369 | 69 | 117 |
| వరి ఏ గ్రేడ్ | 2389 | 69 | 117 |
| జొన్న హైబ్రిడ్ | 3699 | 328 | 191 |
| జొన్న మాల్దండి | 3749 | 328 | 196 |
| సజ్జ | 2775 | 150 | 125 |
| రాగి | 4886 | 596 | 444 |
| మొక్కజొన్న | 2400 | 175 | 135 |
| కంది | 8000 | 450 | 550 |
| పెసలు | 8768 | 86 | 124 |
| మినుములు | 7800 | 400 | 450 |
| వేరు శనగ | 7263 | 480 | 406 |
| పొద్దు తిరుగుడు | 7721 | 441 | 520 |
| సోయాబీన్ (పసుపు పచ్చ) | 5329 | 436 | 292 |
| నువ్వులు | 9846 | 579 | 632 |
| నైగర్ సీడ్ | 9537 | 820 | 983 |
| పత్తి (మధ్య రకం) | 7710 | 589 | 501 |
| పత్తి (పొడవు రకం) | 8110 | 589 | 501 |

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**

- దేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) 81.04 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 14 శాతం వృద్ధిని సూచిస్తుంది.
- 2023-24లో ఎఫ్‌డీఐ 71.3 బిలియన్ డాలర్లు ఉంది.

**2024-25లో ఎఫ్‌డీఐ అత్యధికంగా రాబడుతున్న దేశాలు**

1) సింగపూర్– 14.95 బిలియన్ డాలర్లు
2) మారిషస్– 8.34 బి.డా
3) అమెరికా– 5.45 బి.డా
4) జపాన్– 2.45 బి.డా

- 2024-25లో అత్యధికంగా మహారాష్ట్ర 19.6 బి.డా ఎఫ్‌డీఐ పొందింది. తరువాతి స్థానంలో కర్ణాటక (6.61 బి.డా), న్యూఢిల్లీ (6 బి.డా), గుజరాత్ (5.7 బి.డా), తమిళనాడు (3.68 బి.డా), హర్యానా (3.14 బి.డా), తెలంగాణ (2.99 బి.డా) ఉన్నాయి.

## భారత ఆర్థిక సర్వే 2024-25 ప్రకారం..

- దేశంలో వ్యవసాయ రంగం తరువాత ఎక్కువగా వస్త్ర పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్నారు. 45 మిలియన్లకు పైగా వస్త్ర పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్నారు.
- వస్త్ర పరిశ్రమలో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం 6వ అతిపెద్ద వస్తు ఎగుమతి దేశం.
- సిమెంట్ పరిశ్రమలో చైనా తరువాత భారత్ 2వ అతిపెద్ద ఉత్పత్తి దేశం.
- భారత్ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఫార్మా ఉత్పత్తి దేశం. భారతదేశ సేవల ఎగుమతుల్లో ప్రపంచంలో 7వ స్థానంలో ఉంది.
- భారతీయ రైల్వే ప్రపంచవ్యాప్తంగా 4వ అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.
- ప్రపంచ పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయంలో భారత్ ప్రపంచ వ్యాప్తంగా 14వ స్థానంలో ఉంది.
- గ్లోబల్ రియల్ ఎస్టేట్ పారదర్శకత సూచిక 2024లో భారత్ 89 దేశాల్లో 31వ స్థానంలో ఉంది.
- దేశంలో విద్యుత్ సరఫరా పట్టణ ప్రాంతాల్లో 23.4 గంటలకు, గ్రామీణ ప్రాంతాల్లో 21.9 గంటలకు మెరుగుపడింది. దేశంలో 640.3 బిలియన్ల డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయి.
- యూఎన్‌సీటీఏడీ (యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్) ప్రకారం భారత్ టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్, ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ కోసం ప్రపంచంలో 2వ అతిపెద్ద ఎగుమతి దేశం.

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకానమీ ఫ్యాకల్టీ
హైదరాబాద్
9866709280

